

గులాబీ కండువాకప్పి బీఆర్ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న పార్టీ నాయకుడు నల్లమోతు సిద్ధార్థ

## కార్యకర్తలకు కొండంత అండగా బీఆర్ఎస్

- బీఆర్ఎస్ నియోజకవర్గ యువ నాయకుడు నల్లమోతు సిద్ధార్థ

మిర్యాలగూడ, నవంబర్ 21 : కార్యకర్తలకు కొండంత అండగా బీఆర్ఎస్ పార్టీ ఉంటుందని ఆ పార్టీ నియోజకవర్గ యువ నాయకుడు నల్లమోతు సిద్ధార్థ అన్నారు. పట్టణంలోని బంగారుగడ్డకాలనీకి చెందిన కాంగ్రెస్ నాయకుడు కంచర్లకుంట్ల దయాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో 100మంది కార్యకర్తలు మంగళవారం ఆయన సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా వారికి ఆయన గులాబీ కండువాలు కప్పి సాదరంగా బీఆర్ఎస్‌లోకి ఆహ్వానించారు. అనంతరం మాట్లాడుతూ రాష్ట్రంలో సీఎం కేసీఆర్ ఇంటింటికి ఏదో ఒక సంక్షేమ పథకాన్ని అందించారన్నారు. ఎమ్మెల్యే భాస్కర్‌రావు విజయానికి నాయకులు, కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలని సూచించారు. సంక్షేమ పథకాలు కొనసాగాలంటే బీఆర్ఎస్ పార్టీకి ప్రజలంతా అండగా నిలవాలని కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కుర్ర విష్ణు, నాయకులు శ్రీనివాస్‌గౌడ్, ఎండీ కరీం, నర్సింహారెడ్డి, రామకృష్ణారావు పాల్గొన్నారు.

### సంక్షేమ పథకాలు కొనసాగాలంటే బీఆర్ఎస్‌ను గెలిపించాలి

దామరచర్ల : రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమ పథకాలు కొనసాగాలంటే బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి నల్లమోతు భాస్కర్‌రావును మరోమారు భారీ మెజార్టీతో గెలిపించాలని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు నల్లమోతు సిద్ధార్థ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం మండల కేంద్రంలో ఇంటింటికి ప్రచారం చేశారు. ప్రతి ఇంటికి వెళ్లి ఎమ్మెల్యే భాస్కర్‌రావు మండలంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. సీఎం కేసీఆర్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికీ చేరాయన్నారు. మండలంలో నిర్మిస్తున్న యాదాద్రి పవర్‌ప్లాంటు వల్ల అనేక ప్రయోజనాలు కలుగుతాయని, ఇంకా అనేక పరిశ్రమలు ఏర్పాటుకు చాలామంది ముందుకొస్తున్నాయని, ఇలాంటి అభివృద్ధి కొనసాగాలంటే తిరిగి కేసీఆర్ సీఎం కావాలన్నారు. ఆయన వెంట నాయకులు వీరకోటిరెడ్డి, సోము సైదిరెడ్డి, వెంకటేశ్వర్లు, బాల సత్యనారాయణ, నాగేశ్వర్‌రావు, రఫీ, బాలూనాయక్, వీరసైదులు పాల్గొన్నారు.

## ఈపాస్ మిషన్‌తో ఎరువులు విక్రయించాలి : డీఏఓ

మిర్యాలగూడ, నవంబర్ 21 : ఫర్టిలైజర్స్ దుకాణదారులు రైతులకు ఈ-పాస్ మిషన్‌తో ఎరువుల విక్రయాలు జరుపాలని జిల్లా వ్యవసాయ శాఖాధికారి పి.శ్రవణ్‌కుమార్ అన్నారు. పట్టణంలోని రైతువేదికలో వ్యవసాయ సంచాలకుడు పి.నాగమణి అధ్యక్షతన ఏఓలు, డివిజన్ స్థాయి ఎరువుల దుకాణాల డీలర్లతో మంగళవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రతిరోజూ ఎరువుల అమ్మకాలు, కొనుగోలు వివరాలను సంబంధిత ఏఓకి సమర్పించాలన్నారు. రైతులకు నాణ్యమైన విత్తనాలు, పురుగు మందులు మాత్రమే విక్రయించాలన్నారు. కల్తీ విత్తనాలు విక్రయిస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో ఏఓలు బి.కల్యాణ్ చక్రవర్తి, డి.సైదా, అర్చన, రుషేంద్రమణి, డీలర్లు రామ్మూర్తి, హరిబాబు పాల్గొన్నారు.

# అభివృద్ధిని చూసి మరోమారు ఆశీర్వదించండి

- కాంగ్రెసోళ్ల మాయ మాటలు నమ్మొద్దు
- ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు

మాడ్గులపల్లి, నవంబర్ 21: నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేశానని, మరింత అభివృద్ధి కోసం తనను మరో మారు ఆశీర్వదించాలని బీఆర్ఎస్ మిర్యాలగూడ ఎమ్మెల్యే అభ్యర్థి నల్లమోతు భాస్కర్‌రావు అన్నారు. మంగళవారం మండలంలోని కుక్కడం, గంధ్రవానిగూడెం, ఇసుకబావిగూడెం, తోపుచర్ల, సీత్యాతండా, బీమనపల్లి, కల్వలపాలెం గ్రామాల్లో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు అలుగుబెల్లి అమరేందర్‌రెడ్డితో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి ఎమ్మెల్యే భాస్కర్‌రావుకు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ చేసిన అభివృద్ధి కార్యక్రమాలు, అమలు చేస్తున్న పథకాలు దేశానికే ఆదర్శంగా నిలిచాయన్నారు. రైతుబంధు, రైతుబీమా వంటి పథకాలతో సాగును పండుగలా మార్చారన్నారు. 2014కు ముందు కాంగ్రెసోళ్లు 7 వేల మెగావాట్ల విద్యుత్ మాత్రమే ఇచ్చేటోళ్లని, తెలంగాణ ఏర్పాటైన తర్వాత సీఎం కేసీఆర్ సారథ్యంలో నేడు రాష్ట్రంలో 24వేల మెగావాట్ల విద్యుత్ అందిస్తున్నట్లు చెప్పారు. 60 ఏండ్ల పాలనలో కాంగ్రెస్ పార్టీ ప్రజలకు చేసిందేమీ లేదన్నారు. సీఎం కేసీఆర్ ప్రతి సామాజికవర్గ అభివృద్ధికి పెద్దపీట వేస్తూ సంక్షేమ పథకాలను గడపగడపకూ అందిస్తున్నారని పేర్కొన్నారు. రైతులకు, పరిశ్రమలకు 24గంటల విద్యుత్‌ను అందించిన ఏకైక రాష్ట్రంగా తెలంగాణ మాత్రమే అన్నారు. ప్రస్తుత బీఆర్ఎస్ మ్యానిఫెస్టో ఎంతో అద్భుతంగా ఉందన్నారు. వికలాంగుల పింఛన్ రూ.6వేలకు, ఇతరులకు రూ.5వేలకు పెంచుతామని చెప్పడం అభినందనీయమన్నారు. నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో సీసీ రోడ్లు, డ్రైనేజీలు, వీధి దీపాలు, డంపింగ్‌యార్డు, పల్లెప్రకృతివనం, వైకుంఠధామాలు ఇలా అన్ని సదుపాయాలు కల్పించామన్నారు. ఎన్నికల సమయంలో ప్రజలను మభ్య పెట్టేందుకు కాంగ్రెస్ నాయకులు తమ మానిఫెస్టో ద్వారా మోసపూరిత హామీలు గుప్పిస్తున్నారని పేర్కొన్నారు. ప్రజలు వారి మాటలను నమ్మి మోసపోవద్దని కోరారు. కారు గుర్తుకు ఓటు వేసి తనను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ పోకల శ్రీవిద్యారాజు, జడ్పీ కోఆప్షన్ సభ్యుడు మోసిన్‌అలీ, పీఏసీఎస్ చైర్మన్ జెర్రిపోతుల రాములుగౌడ్, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పాలుట్ల బాబయ్య, రాష్ట్ర నాయకుడు నిమ్మల నవీన్‌రెడ్డి, సర్పంచులు అలుగుబెల్లి గోవింద్‌రెడ్డి, నిమ్మల గోవిందమ్మ, వాంకుడోతు సుధాకర్, మేకల లింగమ్మ, గడ్డమీది సైదులు, ఎంపీటీసీ కత్తి కనకారెడ్డి, మాజీ ఎంపీటీసీలు పుట్ట పద్మ, శర్మ, నాయకులు కర్ర శ్రీనివాస్‌రెడ్డి, నకిరేకంటి రాంబాబు, కేసాని పూర్ణయ్య, చౌక్కారావు, కొండేటి జలంధర్, రామస్వామి, ఎర్రెడ్ల అంజిరెడ్డి, మస్తాన్‌అలీ పాల్గొన్నారు.



మాడ్గులపల్లి : ప్రచారంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు పక్కన బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు అలుగుబెల్లి అమరేందర్‌రెడ్డి



ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు ప్రచారానికి పెద్ద సంఖ్యలో హాజరైన ప్రజలు



మిర్యాలగూడ రూరల్ : కొత్తగూడెంలో ఎమ్మెల్యే భాస్కర్‌రావును గెలిపించాలని కోరుతూ ప్రచారం చేస్తున్న ఎంపీపీ సరళాహన్మంతరెడ్డి



అడవిదేవులపల్లిలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి కుర్ర శ్రీను, మార్కెట్ డైరెక్టర్‌వెంకటేశ్వర్లు, కోఆప్షన్ సభ్యుడు షేక్ బాబుజాని,

## ఎన్నికల ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలి

- ఎన్నికల పరిశీలకుడు చంపావత్

మిర్యాలగూడ, నవంబర్ 21: శాసనసభ ఎన్నికల ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలని జనరల్ అబ్జర్వర్ అవినాశ్ చంపావత్ అన్నారు. మంగళవారం పట్టణంలోని కేఎన్ఎం డిగ్రీ కళాశాలలో పీఓ, ఏపీఓలకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమాన్ని ఆయన పరిశీలించి మాట్లాడారు. ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు పోలింగ్ సిబ్బంది నడుచుకోవాలని సూచించారు. ఆయన వెంట రిటర్నింగ్ ఆఫీసర్ చెన్నయ్య, రెవెన్యూ అధికారులు, సిబ్బంది ఉన్నారు.

## ట్రాక్టర్‌ను ఢీకొని యువకుని మృతి

దామరచర్ల, నవంబర్ 21: ప్రధాన రహదారి వెంట ఆగిఉన్న ట్రాక్టర్‌ను స్కూటీపై వస్తున్న యువకుడు వెనుక నుంచి ఢీకొనడంతో తీవ్రంగా గాయపడి అక్కడికక్కడే మృతి చెందిన ఘటన మండలంలోని బొత్తలపాలెం గ్రామం నార్కట్‌పల్లి-అద్దంకి రహదారిపై మంగళవారం చోటు చేసుకుంది. వాడపల్లి పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. అడవిదేవులపల్లి గ్రామానికి చెందిన పాశం గోపి(28) ఆంధ్రాలోని పల్నాడు జిల్లా పిడుగురాళ్ల సమీపంలోని జానపహాడ్‌లో ఆర్ఎంపీ వైద్యుడిగా పనిచేస్తున్నాడు. మిర్యాలగూడ పట్టణంలో మందులు కొనుగోలు చేసుకొని జానపహాడ్‌కు వెళ్తున్న క్రమంలో బొత్తలపాలెం వద్ద రహదారి పక్కన నిలిచిఉన్న ట్రాక్టర్‌ను వెనుక నుంచి ఢీకొట్టాడు. ప్రమాదంలో తీవ్రంగా గాయపడి అక్కడికక్కడే మృతి చెందాడు. వాడపల్లి పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం మిర్యాలగూడ ఏరియా దవాఖానాకు తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు పోలీసులు తెలిపారు.

## షాపులోకి దూసుకెళ్లిన ఆటో

మిర్యాలగూడ రూరల్, నవంబర్21: ఆటో అదుపుతప్పి రోడ్డు పక్కన ఉన్న దుకాణంలోని దూసుకెళ్లిన సంఘటన మంగళవారం మండలంలోని కోదాడ-జడ్చెర్ల జాతీయ రహదారి శ్రీనివాస్‌నగర్‌లో చోటు చేసుకొంది. త్రిపురారం నుంచి మిర్యాలగూడ వైపు ప్రయాణికులతో వెళ్తున్న ఆటో అదుపుతప్పి దుకాణంలోకి దూసుకెళ్లడంతో దుకాణ యజమాని బాశెట్టి మణికి కాలు విరిగి తీవ్రగాయాలైనాయి. ఈ విషయమై తమకు ఫిర్యాదు అందలేదని పోలీసులు తెలిపారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

WANTED
★ రామకృష్ణ గ్రూప్ (TS No. 1) Hyd. శ్రీమంతుల ఇండ్లలో వృద్ధులకు/పేషెంట్ల సేవకు, వంట/ఇంటి పని, బేబీకేర్ కొరకు M/F వర్కర్లు కావలెను. భో+వ+జీతం: 15-21 వేలు. ఏజెంట్లకు 5 వేలు కమీషన్. తెలంగాణ అంతటా వర్కర్లను మీ ఇంటికి పంపగలము. Ph: 9618802390, 9912611122.
NT-314452

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం...
మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...
ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/-
ప్రతి అదనపు లైన్‌కు 50/-
Note: 3+1 Scheme Available
Minimum 4 Lines,
Extra Line - Extra Amount
నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం,
గ్రా: చర్లపల్లి, మం: నల్లగొండ.

| | | |
|---|---|---|
| నల్లగొండ : 9182777626 | నల్లగొండ : 9182777635 | దేవరకొండ : 9182777635 |
| హాలియా : 9182777059 | సూర్యాపేట : 9182777630 | భువనగిరి : 9182777638 |
| మిర్యాలగూడ : 9182777059 | కోదాడ : 9182777196 | చౌటుప్పల్ : 9182777638 |